## సత్యనారాయణకు ఓయూ డాక్టరేట్



ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 21: ఉస్మానియా యూనివర్సిటీ గణిత విభాగంలో మంత్రి సత్యనారాయణ డాక్టరేట్ సాధించారు. డాక్టర్ రామకృష్ణగౌడ్ పర్యవేక్షణలో 'న్యూమరికల్ స్టడీ ఆఫ్ నాన్ న్యూటోనియన్ నానో ఫ్లూయిడ్ ఫ్లో ఓవర్ ఎ వర్టికల్ కోన్ అండర్ ది ఇన్‌ఫ్లుయెన్స్ ఆఫ్ మ్యాగ్నటిక్ ఫీల్డ్'అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచి అధికారులు ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట భూంపల్లి మండలం జంగపల్లి గ్రామానికి చెందిన వారు.

## హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులైన బీహెచ్ఎంసీటీ, బీసీటీసీఏ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల ఆరో సెమిస్టర్ మేకప్ పరీక్షలను ఈ నెల 28 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

## వివిధ కోర్సుల పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 21: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ డిప్లొమా ఇన్ వేదిక్ ఆస్ట్రాలజీ పరీక్షా ఫలితాలతో పాటు ఎంఫార్మసీ సెమిస్టర్ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేశామన్నారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## ఎండీహెచ్ఎం పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 21: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని మాస్టర్స్ డిగ్రీ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ (ఎండీహెచ్ఎం) పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎండీహెచ్ఎం మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును వచ్చే నెల 4లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలన్నారు. రూ.300 అపరాధ రుసుముతో జనవరి 9లోగా చెల్లించవచ్చన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలన్నారు.

## ప్రైవేట్ బడుల్లో.. ఫీజుల నియంత్రణ చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న బాలల హక్కుల పరిరక్షణ వేదిక ప్రతినిధులు

అడ్డగుట్ట, డిసెంబర్ 21 : బాబూ జగ్జీవన్ రామ్ భవనంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక మండల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం అమలు చేయాలని, నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు అందించాలని సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాఠశాలలో పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించడం లేదన్నారు. ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ జరగడం లేదని, దీంతో ఆయా స్కూల్ యజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని వారు పేర్కొన్నారు. మారేడ్‌పల్లి మండలంలో 193 మంది బడులకు వెళ్లకుండా బాలకార్మికులుగా ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక ప్రతినిధులు లక్ష్మీనారాయణ, రమాదేవి, ప్రవీణ్, మల్లేష్, భాస్కర్, నర్సింహ, కౌసల్య, భారతమ్మ, ప్రకాష్, సందీప్, ఎమ్‌వీ ఫౌండేషన్ ఆర్గనైజర్స్ ఎ.సువర్ణ, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబైన వేంకటేశ్వర స్వామి ఆలయాలు

**రేపే వైకుంఠ ఏకాదశి దర్శనం • ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు • హాజరుకానున్న పలువురు ప్రముఖులు**

సికింద్రాబాద్/మారేడ్‌పల్లి,డిసెంబర్ 21: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం ముస్తాబైంది.సికింద్రాబాద్ నామాలగుండు కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 23,24 శని,ఆదివారాల్లో నిర్వహించే ఏకాదశి,ద్వాదశికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఉత్సవాల్లో ప్రత్యేకంగా బంగారు చాయతో ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారం ద్వారా భక్తులు దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా స్థానిక బీఆర్ఎస్ నాయకుడు , ఆలయ చైర్మన్ నోముల ప్రకాశరావు నేతృత్వంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఈ పూజా కార్యక్రమాలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్,తలసాని శ్రీనివాస్ యాదవ్‌లతో పాటు సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ, ఇతర అధికారులు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొంటారని వివరించారు.



భారీ సెట్టింగ్‌తో ముస్తాబైన కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం



విద్యుత్ దీపాలతో అలంకరణలు,స్వాగత తోరణాలు,భారీ సెట్టింగులు

**శ్రీ వేంకటేశ్వర పెరుమాళ్ ఆలయంలో..**

మోండా డివిజన్ శివాజీనగర్‌లోని శ్రీ వేంకటేశ్వర పెరుమాళ్ ఆలయంలో ఈ నెల 23న జరిగే వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈఓ కె.పి సత్యమూర్తి తెలిపారు. గురువారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో పలువురు ప్రముఖులు హాజరుకానున్నట్లు ఈఓ సత్యమూర్తి పేర్కొన్నారు.



ఆలయంలో కొలువు దీరిన స్వామి వారు

## సమస్యల పరిష్కారానికి కృషి

**కార్పొరేటర్ సామల హేమ**

సికింద్రాబాద్: సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర్‌నగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ సామల హేమ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర్‌నగర్,శ్రీనివాస్‌నగర్ కాలనీలో నాయకులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా స్థానికల సమస్యలను కార్పొరేటర్ అడిగి తెలుసుకున్నారు.దీంతో స్థానికులు సీసీ రోడ్డు నిర్మించాలని కోరగా, ఇప్పటికే సీసీ రోడ్డుకు నిధులు మంజూరయ్యాయన్నారు. ఆ పనులను వారం రోజుల్లో ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి పాల్గొన్నారు.



వెంకటేశ్వర్‌నగర్‌లో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ హేమ

## సేవల లోపం.. 10 వేల నష్టపరిహారం చెల్లించాలి

సిటీబ్యూరో, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ): బంజారాహిల్స్‌కు చెందిన దేవేందర్‌రెడ్డి విశ్రాంత ఉద్యోగి. 575 యూవో టెక్ ప్లస్ క్రిప్టో ట్రాక్టర్, రోటవేటర్ మహబూబ్‌నగర్ జిల్లాలోని మెట్టుగడ్డలో ఉన్న శ్రీజయరామ ఆటోమోటివ్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి కొనుగోలు చేశాడు. ఇందుకు గాను రూ.7 లక్షల 2వేలు చెల్లించారు. కాగా, ట్రాక్టర్, రోటవేటర్ కొనుగోలు సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం యంత్రాలు సేవలందించలేదంటూ వినియోగదారుడు సదరు సంస్థకు తెలిపారు. అయినప్పటికీ సంస్థ ఎగ్జిక్యూటివ్స్ సమస్యను పరిష్కరించలేదు. దీంతో కొనుగోలుదారుడు ఆర్థికంగా తీవ్ర నష్టాన్ని చూసినట్లు పేర్కొన్నారు. దీంతో వినియోగదారుడు హైదరాబాద్ వినియోగదారుల కమిషన్–1కు తగిన ఉపశమనాన్ని చేకూర్చాలని ఫిర్యాదు చేశారు. ఈ కేసును కమిషన్ అధ్యక్షురాలు బి.ఉమావెంకట సుబ్బలక్ష్మి, సభ్యుడు బి.రాజారెడ్డిలతో కూడిన బెంచ్ విచారించింది. ఫిర్యాదుదారుడికి సేవలందించడంలో విక్రయ సంస్థ నిర్లక్ష్యం వహించిందని పేర్కొన్నది. పూర్తి స్థాయి సేవలందించాలని ఆదేశించింది. దీంతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు రూ.10వేలు నష్టపరిహారం చెల్లించడంతోపాటు రూ.5వేలు కోర్టు ఖర్చుల కింద అందజేయాలని ఆదేశించింది.

## అనాథ ఆశ్రమంలో..అన్నదానం

అడ్డగుట్ట, డిసెంబర్ 21 : కవాడిగూడలోని అనాథ ఆశ్రమంలో మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్పొరేటర్ కుమారుడు కన్నయ్య 8వ వర్ధంతిని పురస్కరించుకొని సుమారు 170 మంది అనాథ పిల్లలకు గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... అన్నిదానాల్లో కెల్లా అన్నదానం గొప్పదన్నారు. టీమ్ కేర్, షేర్ ఫౌండేషన్ ప్రతినిధులకు ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## రూ. 20 లక్షల బీమా చెల్లింపు

హిమాయత్‌నగర్,డిసెంబర్21: ప్రమాదవశాత్తు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఓ వ్యక్తికి గురువారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ హిమాయత్‌నగర్ శాఖ వ్యక్తిగత బీమా కింద రూ.20 లక్షలను మంజూరు చేసినట్లు బ్యాంక్ మేనేజర్ అశోక్‌కుమార్ తెలిపారు. షాద్‌నగర్‌కు చెందిన జె.హరి అనే వ్యక్తి రూ.1000 చెల్లించి ఎస్‌బీఐ జనరల్ బీమాను నమోదు చేసుకున్నాడు.ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగి మృతి చెందడంతో వారికి నామినిగా ఉన్న అతడి భార్య శారదకు బీమా రూ. 20 లక్షలు చెల్లించినట్లు ఆయన తెలిపారు.

FORM NO.2
SUMMONS FOR SETTLEMENT OF ISSUES IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT NAGARKURNOOL
O.S.NO.143 OF 2015
Tamatam Parvathalu Goud and others ...Plaintiffs
And
Tamatam Srinivasulu Goud and others ...Defendants
To
2)Tamatam Venkateswarlu Goud s/o Tamatam Narsimha Goud,. Age: 50 yrs, Occ:Business, r/o Medipur village of Tadoor Mandal, presently residing Flat No.101, 2nd Floor, Plot No.101, SNS Homes-III ,Secunderabad Club down, AOC Gate line, Sainagar Colony, Picket, Secunderabad-500009
Whereas the Plaintiff has instituted as suit against you for Partition and separate possession of the property,
Take notice of the facts in the above said case summons against you were not serving upon you in way or other. Hence,You are hereby summoned to appear before the hon'ble Senior Civil Judge's court at Nagarkurnool on 9th day of January, 2024, at 10-30 O'Clock in the forenoon to answer the claim, either in person or through your agent/advocate, and further you are hereby directed to file within 30 days of Service of this Summon a written statement of your defence. Failing which the matter will be heard and determined in your absence.
GIVEN by the order of the hon'ble court.
//through//
S.SHYAM PRASAD RAO, ADVOCATE
NAGARKURNOOL, Cell No.9440249872